## లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూంలు అందచేయండి



కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 660మందిని గత ప్రభుత్వ హయాంలో లాటరీ పద్ధతిలో ఎంపికచేశామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, పట్టణ మాజీ అధ్యక్షులు మోహియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జిల్లాలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం 4 రోజులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మెదక్‌లో మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా వివిధ వార్డులను సందర్శిస్తూ పాత టైర్లు, గోళాలు, నీరు నిల్వ ఉండు వాటిని పరిశీలించి దగ్గరుండి పారబోయించారు. మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించవలెను. అని ఇందులో భాగంగా డ్రైడే యాక్టివిటీస్ నిర్వహించవలెనని తెలిపారు తెలిపారు. గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, ఎస్ ఎస్ జి మెంబర్లు మరియు మల్టీపర్పస్ వర్కర్లు ఒక టీం గా ఏర్పడి ప్రతి ఇంటి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలోని పరిసరాల్లో గల నీటి తొట్లు ,పాత టైర్లు కొబ్బరి బోండాలు పూలకుండీలు ,ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించవలెనని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



రైతులతో ముచ్చటిస్తున్న జిల్లా అధికారి శివప్రసాద్

## రైతు నేస్తంలో పాల్గొనండి..లాభాలు పొందండి

### జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

**గుమ్మడిదల ఆగస్టు 05 ప్రభాతవార్త :** రైతు వేదికలో మంగళవారం జరిగిన రైతునేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి కె. శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం జరిగే రైతునేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వెదజల్లే పద్ధతి లో వరి పండించడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని, పంట దిగుబడి అధికంగా రావడంతోపాటు సమయం, ఖర్చు ఆదా అవుతాయని వివరించారు. గుమ్మడిదల, కొత్తపల్లి, నల్లవల్లి, నాగిరెడ్డిగూడెం గ్రామాలలో ఇప్పటికే ఈ పద్ధతి ద్వారా వరి పండిస్తున్నందుకు రైతులను ఆయన అభినందించారు. వెదజల్లే పద్ధతి వరి లో కలుపు యాజమాన్యం కీలకం అని వివరించారు. ప్రస్తుతం పంటలలో ఎరువుల వాడకం తగు మోతాదు లో వాడాలని, యూరియా కి బదులు గా నానో యూరియా వాడాలని సూచించారు.అదేవిధంగా రైతులు ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఏఈఓలు నిఖిత, ప్రణవి రైతులు పాల్గొన్నారు.

## ఫైలేరియా నిర్మూలనలో భాగస్వామి కావాలి

### జిల్లా మలేరియా అధికారి ప్రవీణ్‌కుమార్



ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా అధికారి ప్రవీణ్ కుమార్

**గుమ్మడిదల ఆగస్టు 5 ప్రభాతవార్త :** జాతీయ ఫైలేరియా నిర్మూలన లో భాగం మంగళవారం మండల పరిధిలోని గుమ్మడిదల, కానుకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది వలంటీర్లు వారికి మాస్ డ్రగ్ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మలేరియా జిల్లా అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ ఆగస్టు 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 2 సంవత్సరాలు పైబడిన వారందరికీ బోదకాలు నివారణ మందులను వేసుకునే విధంగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వేయిస్తారు. బోదకాలు నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమాజం నుండి బోదకాల వ్యాధిని నిర్మూలించాలి అన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి మధుకర్, డాక్టర్ మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్, భాగ్య లక్ష్మి, శోభ, శైలజ, వేణుకుమారి, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజరైన అధికారులు సస్పెన్షన్

**చౌటకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 1వ తేదీన సీఈఓ జానకిరెడ్డి మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సందర్భంగా జూనియర్ అసిస్టెంట్ ఎల్ ప్రీతం నాయక్, ఆఫీస్ సబ్‌ర్డినేట్ ఎండి హైదర్ అలీలు సెలవు పెట్టకుండా గైర్హాజరు అయిన విషయం పాఠకులకు విధితమే. విధులకు ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరు అయిన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ జడ్పీ సీఈఓ జానకిరెడ్డి సోమవారం రాత్రికి సస్పెడ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్‌లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులతో పాటు పాలిటెక్నిక్ విద్యార్థులకు కళాశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాల మొదటి అంతస్థులో కొనసాగుతున్న శాతవాహణ ఇంజనీరింగ్ కళాశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మొదటి కౌన్సిలింగ్‌లో అడ్మిషన్‌లు పొందిన విద్యార్థులు రెండవ కౌన్సిలింగ్‌లో వేరే కళాశాలలకు ఎందుకు వెళ్లారని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుపుకున్నారు. అయితే కళాశాల హుస్నాబాద్ పట్టణాకి దూరంగా ఉండడంతో పాటు అక్కడ హాస్టల్ వసతి లేదని తెలుసుకున్నారు. కళాశాలలో చదువుకునే విద్యార్థులు బాలురు, బాలికలకు వేరు వేగుగా తాత్కాలిక హాస్టల్స్ ఏర్పాటు చేసేందుకు భవనాలను అన్వేషించాలన్నారు. కళాశాల నుండి ఒక్క అడ్మిషన్ కూడా భయటకు వెల్లకుండా చూసుకోవాల్సిన బాద్యత ప్రిన్సిపాల్, అధ్యాపకులదే అని వారికి కావాల్సిన సౌకర్యాలు అన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులందరికి సరిపడా నీటి సౌకర్యం ఉండాలని మిషన్ భగీరథ డిఈకి ఆదేశించారు. ఐఓసి కార్యాలయం నుండి కళాశాల వరకు సిసి రోడ్డు ఏర్పాటుకు పంచాయతీ రాజ్ అధికారులు కొలతలు తీసి వెంటనే ఎస్టిమేషన్ పంపించాలన్నారు. కళాశాల ప్రాంగణంలో చెట్ల పొదలను తొలగించి శుభ్రం చేయించాలన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం ఉదయం సాయంత్రం కళాశాల వేలల్లో బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రవికుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

# ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభం

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**నంగునూర్, ఆగస్టు 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్మెట్టలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. మంగళవారం నర్మెట్టలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాకర్టీని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉద్యానవన శాఖ, అయిల్‌ఫెడ్, రెవెన్యూ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. త్వరలో సిఎం చేతుల మీదుగా ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని, అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాత్కాలిక హెలిప్యాడ్ నిర్మించాలని, ముంద్రాయినుంచి నంగునూర్ వరకు రోడ్డు ఇరువైపుల చిన్న చిన్న చెట్ల పొదలను తొలగించి క్లియర్ చేయాలన్నారు. ఫ్యాక్టరీ అప్రోచ్ రోడ్డు, ఫ్యాక్టరీ లోపల రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. ఫ్యాక్టరలో భూమిని చదును చేసి రోడ్డు వెంట మొక్కలను నాటాలని బహిరంగ సభ ఏర్పాటు, వాహనాలపార్కింగ్ ఏర్పాటు ప్రొటోకాల్ ప్రకారం అతిధుల ఆహ్వానం, స్టేజి డెకరేషన్, స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయిల్‌పామ్ రైతుల విజయగాథలు, ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణంపైన వీడియోల ప్రదర్శన నిర్వహించాలన్నారు. సభకు వచ్చే రైతులకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆమె వెంట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, అడిషనల్ డిఆర్డీఓ సుధీర్, అయిల్‌ఫెడ్ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, తహశీల్దార్ సరిత, ఎపిఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నర్మెట్టలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి



మాట్లాడుతున్న చుక్కా రాములు

## ఫలించిన సిపిఎం పోరాటం..13న డబుల్ ఇళ్ల కేటాయింపు

### -సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు సిపిఎం చేసిన పోరాటాల ఫలితంగా ఈ నెల 13న ఇండ్ల తాళాలు ఇచ్చేందుకు అధికారులు సమాయాత్తం అవుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్కా రాములు పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం ధర్నా చేసేందుకు సన్నద్ధమవుతుండగా పోలీసులు, రెవిన్యూ అధికారులు సిపిఎం నాయకులను చర్చలకు ఆహ్వానించి 13న ఇండ్ల తాళాలు ఇచ్చేందుకు (కలెక్టర్ అందచేసిన పత్రాన్ని అందచేస్తూ) తహసీల్దార్ సై అన్నారన్నారు. పోరాడితే కాని సమస్యలు పరిష్కారించరా అని అధికారులను చుక్కరాములు విచారం వ్యక్తం చేశారు.అధికారులు చెప్పినట్లుగా 13వ తేదీన లబ్దిదారులకు ఇండ్ల తాళాలు ఇవ్వకుంటే లబ్దిదారులు ఇండ్లలోని చేరుకుని కాపురాలు ప్రారంభిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదంర్శి జయరాజు, ఏరియా కార్యదర్శి బి రాంచందర్, ఏరియా కమిటి సభ్యులు మహిపాల్, నాయకులు ముతబీర్, రాజిరెడ్డి,బక్కన్న, బాల్‌రాజ్, సిఐటియునాయకులు నరేష్, వంశీ, కిరణ్, సాయిగౌడ్, బాబు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి శిక్షణకు ఎన్నికైన ఉపాధ్యాయుడు చిన్నబ్రహ్మయ్య

**మర్కుక్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు వై.చిన్నబ్రహ్మయ్య జాతీయస్థాయి శిక్షణకు ఎన్నికయ్యారు. గత మే నెలలో మర్రి చెన్నారెడ్డి మానవ హక్కుల భవనంలో ప్రదర్శించిన ఉత్తమమైన బోధనా పద్ధతుల నుండి వీరితోపాటు మరో ముగ్గురు ఉపాధ్యాయులు ఎన్నిక కాగా ఈనెల 12 నుండి సెప్టెంబర్ 2 వరకు 21 రోజుల పాటు ఢిల్లీ సిసిఆర్‌టి భవన్‌లో జరిగే శిక్షణకు హాజరుకావాల్సిందిగా రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ సెక్రటరీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీచేయడం జరిగింది. జాతీయ స్థాయి వర్క్‌షాప్‌కు ఎన్నికైన ఉపాధ్యాయుడు చిన్నబ్రహ్మయ్యను మండల విద్యాధికారి ఏ.వెంకటరాములు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు, అమ్మ ఆదర్శ కమిటీ, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## సిఈఐఆర్‌లో ఫిర్యాదు చేసిన 259 సెల్‌ఫోన్‌లు రికవరీ

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్‌లు పోగొట్టుకుని సిఈఐఆర్‌లో ఫిర్యాదు చేసిన 269 సెల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొబైల్ రికవరీ మేళా కార్యక్రమంలో బాధితులకు ఎస్‌పి సెల్‌ఫోన్‌లను అందచేశారు. సెల్‌ఫోన్‌లను పోగొట్టుకున్న, దొంగలించబడిన ఫోన్‌లను (ఇతర రాష్ట్రాలో సైతం) రికవరీ చేసేందుకు గత వారం రోజుల క్రితం జిల్లా ఐటి, సైబర్ సల్, ఎస్-న్యాబ్ సిబ్బందితో ప్రత్యేక బృంధాలను ఏర్పాటు చేసి రికవరీ చేశామన్నారు. ప్రత్యేక బృంధం ఇంచార్జి కిరణ్‌కుమార్, అదికారులు రాజలింగం,రవవి,స్నేహిత, భవానీ, హరరికృష్ణ, శ్రీహరి,ఇర్ఫాన్ అలీ,సుమ, మమత,హరీష్, ఇందిరా, జ్యోతి, సతీష్, దీపక్ తదితరులు ఫోన్‌ల రికవరీలోకీలకంగా వ్యవహరించాలని ఎస్‌పి పరితోష్ పంకజ్ ప్రత్యేకంగా అభినందించారు.



తహసీల్ధార్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

## రెవెన్యూ డివిజన్ సాధించేవరకు పోరాటం ఆగదు

### జెఏసి చైర్మెన్ నర్సయ్య

**కొమురవెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించుకునేవరకు పోరాటం ఆగదని చేర్యాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ వక్లాభరణం నర్సయ్య అన్నారు. మంగళవారం చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై కొమురవెల్లి మండలంలోని 11 గ్రామాలలో 200ల ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమురవెల్లి తహసీల్ధార్‌కు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి సత్తిరెడ్డి, బూరుగు సురేష్, బాల నర్సయ్య, శ్రీధర్‌రెడ్డి, బిక్షపతి, సిద్దప్ప, తలారి కిషన్, కిష్టయ్య, నర్సింహులు, కర్ణాకర్, రాజేందర్‌రెడ్డి, విజేందర్, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, కృష్ణ, కనకచారి, సాయిమల్లు, రమేష్, వెంకటేష్, ఆంజనేయులు, వెంకటేశంతో పాటు అఖిల పక్ష నాయకులు ఉన్నారు.

## కోడ్ రాకముందే వేడెక్కిన రాజకీయం

**మనూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల నగార మోగకముందే మండలంలో ఎన్నికల వేడి రాజుకుంటోంది. సెప్టెంబరు 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో మండలంలో జడ్పీ టిసి, ఎంపిపి స్థానంలో ఆశీనులయ్యేందుకు నాయ కులు పోటీ చేసేందుకు టికెట్ వేటలో పడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో పాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎంపి స్థానాల్లో సైతం కాంగ్రెస్ వారు ఉండటంతో టికెట్ దక్కితే గెలుపు సునాయాసం అవుతుందని ఆశలో నాయకులు టికెట్ వెటలో పడ్డారు. 10 సంవత్సరాల పాటు కష్టాల్లో ఉన్న కాంగ్రెస్‌కు అండదండగా ఉంటూ ఎంపి, ఎమ్మెల్యే స్థానాలను కైవశం చేసుకునేందుకు కృషి చేశామని, టికెట్ దక్కితే గెలుపు తథ్యమన్న నమ్మకంతో ఉన్న నాయకులు తమకే టికెట్ దక్కేలా తమ వంతు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. గత ఎన్నికలో జడ్పీటిసి సభ్యుడిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన పోతుల నిమల సంగారెడ్డి, తుమ్నూర్ మాజీ సర్పంచ్ సేరి బ్రహ్మానందరెడ్డి రెండు పర్యాయాలు సర్పంచ్‌గా సేవలందించినం దున మండల ప్రజలకు సేవచేయాలన్న ఉద్దేశంతో. డవ్వూర్ గ్రామానికి చెందిన న్యాయాది సంగన్న, యువ నాయకులు బిరదర్ దత్తు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డిలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ పార్టీ తరఫున మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్(రెండుమార్లు ఎల్గోయి సర్పంచ్‌గా), బాదల్‌గావ్ మాజీ సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు నాగప్ప మాటి పాటిల్, బెల్లాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్‌రెడ్డితో పాటు మరికొందరు జడ్పీటిసి టికెట్ వేటలో పడ్డట్లు ప్రచారం సాగుతోంది. ఇక భార తీయ జనతా పార్టీ నుంచి పార్టీ మండల మాజీ అధ్యక్షులుకరణం ఈశ్వరప్ప పార్టీ టికెట్ ఆశిస్తు న్నట్లు ప్రచారం సాగుతోంది. మండలంలోని ఏ గ్రామంలోని హోటల్‌లలో, ప్రధాన కూడళ్లలో స్థానిక సంస్థల ఎన్నికలపైనే ప్రజలు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

## విద్యార్థినిపై ఉపాధ్యాయుడి లైంగిక దాడి

### -టీచర్‌పై ఫోక్సో కేసు నమోదు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** తల్లిదండ్రుల తర్వాతి స్థానంలో ఉండి విద్యాబుద్దులు నేర్పించాల్సిన ఆ ఉపాధ్యాయుడు బిడ్డలాంటి విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడుతున్న సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఓ ప్రయివేటు పాఠశాలలో సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని సెయింట్ ఆంథోనీస్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థిని (10)పై ఆంగ్లం బోధించే ఉపాధ్యాయుడు వేధింపులకు పాల్పడుతుండటంతో విద్యార్థిని తన తల్లిదండ్రులకు తెలుపడంతో తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకుపోగా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులకు తెలుపడంతో కుటుంబ సభ్యులు పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాల వద్ద ఆందోళన వాతావరణం ఏర్పడింది.ఆంగ్లం బోధించే ఉపాధ్యాయుడు నిత్యం విద్యార్థిని మానసికంగా వేదిచడంతో పాటు బూతు మాట్లాలతో ఇబ్బందులకు గురిచేస్తూ వస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేయగా పాఠశాల ఆవరణలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పాఠశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకుని ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకుని ఉద్రిక్త పరిస్థితులు సడలేలా చర్యలు తీసుకున్నారు. విద్యార్థిని వేదించిన ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సిఐ రమేష్ వివరించారు.

## అదుపు తప్పిన బైక్-వ్యక్తి మృతి

**చౌటకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రం సమీపంలోని సంగారెడ్డి-నాందేడ్ 161వ జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలపరిధిలోని కోర్పోలు గ్రామానికి చెందిన తునిక శివచందర్ (48) తన అత్తగారి ఊరైన అందోలు మండలం తాలెల్మ నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో బైక్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. ప్రమాదంలో శివ చందర్ అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పుల్‌కల్ పోలీసులు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విశ్వజన్ పేర్కొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రూ. 30 వేల జరిమాన



జరిమానా రశీదు అందిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్‌రూరల్/ బెజ్జంకి, ఆగస్టు5, ప్రభాతవార్త :** హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని బెజ్జంకి మండలం చీలపూర్‌పల్లి చెందిన దుంద్ర రేణుక గతంలో గుడుంబా విక్రయిస్తూ పట్టుబడగా బెజ్జంకి తహసీల్ధార్ ఎదుట హాజరుపరచగా తహసీల్ధార్ వారిని బైడోవర్ చేయగా మళ్లీ ఇలాంటి తప్పు చేయను అని హామీ ఇచ్చి వెళ్లి తిరిగి గుడుంబా తయారు చేస్తూ పట్టుపడడంతో బైండోవర్ ఉల్లంఘించిన మహిళను తిరిగి మంగళవారం తహసీల్ధార్ చంద్రశేఖర్ ఎదుట హాజరుపరచగా వారికి రూ 30 వేల జరిమానా విధించినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలో ఎవరు గుడుండా విక్రయించినా తయారు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే తెలిసిన వారు వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెపాలన్నారు. తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. బైండోవర్ ఉల్లంగించిన వ్యక్తిని పట్టుకున్న వారిలో ఎక్సైజ్ ఎస్ఐలు రూప, దామోదర్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

## గంజాయి సాగు చేసిన సావిత్రమ్మకు ఐదేళ్ల జైలు



సావిత్రమ్మను జైలుకు తరలిస్తున్న పోలీసులు

**ఝరాసంగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తనకు చెందిన వ్యవసాయ భూమిలో అక్రమంగా గంజాయిని సాగు చేసిన మహిళలకు జైలు శిక్షతో పాటు నగదు జరిమాన విధిస్తూ న్యాయమూర్తి తీర్పును వెలువరించినట్లు ఎక్సైజ్ జిఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సిఐ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం... మండల పరిధిలోని ఇస్లాంపూర్ (రాట్నాలపల్లి)కి చెందిన బోయిని సావిత్రమ్మ తనకు చెందిన వ్యవసాయ భూమిలో 175 గంజాయి మొక్కలను సాగు చేస్తుండగా 2020 సంవత్సరంలో పట్టుకుని కేసు నమోదు చేశామన్నారు. కేసు పూర్వా పరాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి రాజేశ్వర్ కోర్టులో వాదనలు వినిపించగా సంగారెడ్డి జిల్లా మెదటి అదనపు న్యాయమూర్తి కె.జయంతి సావిత్రమ్మకు 5 సంవత్సరాల కారగారశిక్షతో పాటు రూ. 25 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్ సీజ్

**బెజ్జంకి, ఆగస్టు5, ప్రభాతవార్త :** మండలంలోని తోటపల్లి గ్రామంలో గల మోయతుమ్మెద వాగునుండి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మూడు వేరు వేరు ప్రదేశాలలో సుమారు 60టన్నుల ఇసుక డంప్ చేశారని విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు, స్థానిక ఎస్ఐ సౌజన్యతో కలిసి మంగళవారం రోజున పట్టుకున్నారు. ఈ డంపులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సౌజన్య వివరించారు. తదుపరి చర్యల నిమిత్తం ఇసుకను తహసీల్ధార్‌కు బైడోవర్ చేయనున్నట్లు వివరింరు.



ఇసుక డంప్‌ను సీజ్ చేసిన అధికారులు

# మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 5,ప్రభాతవార్త:**

ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేట, గవ్వలపల్లిలో పర్యటించి ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకం, వడ్డీలేని రుణాల కింద మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు కొనసాగిస్తున్న ఆహార ఉత్పత్తి కేంద్రాలను, ఇతర యూనిట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి ఉపాధి మార్గాలను సూచిస్తుదని తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వడ్డీ లేని రుణాలు 7,668 యూనిట్‌లను నెల కొల్పిందని, ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకం కింద 150 యూనిట్లు, వడ్డి లేని రుణాల కింద, లక్ష రుపాయల నుండి 20 లక్షల రూపాయల వరకు అందించడం జరిగిందన్నారు. అలాగే పీఎం ఎఫ్ఎంఈ పథకం కింద రెండు లక్షల నుండి 10 లక్షల వరకు రుణాలు అందిస్తే లబ్దిదారుడు 70 శాతం చెల్లించాల్సి ఉంటుందని, 30 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సరస్వతి, ఏపీఎం నాగరాజు, డీజీఎం యాదగిరిలు ఉన్నారు.



చిన్నశంకరంపేటలో మహిళ వ్యాపారితో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

### పశు వైద్యశాలను తనిఖీ చేసిన కలెక్టర్...

**చిన్నశంకరంపేట, ఆగస్టు 5,ప్రభాతవార్త:**

పశువులకు వైద్యసేవలు సమర్ధవంతంగా అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశు వైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు,పరికరాలు, వ్యాక్సినేషన్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే రైతులకు, పశువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలన్నారు.

వైద్యాలయంలో అందించే సేవలపై సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మూగజీవాలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పశు సంవర్థక శాఖ ఏడి వెంకటయ్య, పశు వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను ఆశీర్వదిస్తున్న ఆలయ పూజారులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు05) :** షాద్‌నగర్ పట్టణంలోని శివమారుతి అయ్యప్ప స్వామి దేవాలయంలో 13 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మదన్‌మోహన్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, దాస కృష్ణయ్య, వీరేశం, మురళీమోహన్ (అప్పి), పాండు, నీరటి వాసు, మాణిక్యం, రాంభూపాల్, గోపాల్, ఆనంద్, పోలేపల్లి సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి అనుగ్రహం అందరిపై ఉండాలి



ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు05) :** ఆంజనేయ స్వామి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలోని శివమారుతి అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రఘునాథ్ యాదవ్, దినేష్ సాగర్, వెంకటేష్, శివచారి, సుధీర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిప్లమా ఇంజనీరింగ్ కోర్సులల్లో స్పాట్ అడ్మిషన్ల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.పరమేశ్వర్ మంగళవారం మీడియాకు తెలిపారు. కళాశాలలో ఉన్న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సులకు ఈనెల 7 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. పాలీసెట్ 2025లో ఉత్తీర్ణులైన వారితో పాటు అర్హత సాధించిన అభ్యర్థులు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చునని, అభ్యరర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లు, వాటి జిరాక్స్‌కాపీలు, నిర్ధారిత ఫీజుతో 8వ తేదిన ఉదయం 9.30 గంటలకు వ్యక్తిగతంగా కళాశాలలో హాజరు కావాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి ఉన్న కోర్సుల్లో చేరాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యలకు పరిష్కార మార్గంగా ఎమ్మెల్యే శంకర్

- షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, యువనేత అందెమోహన్.



మీడియాతో మాట్లాడుతున్న బాబర్‌ఖాన్, అందెమోహన్ తదితరులు

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 5, (ప్రభాతవార్త) :** ప్రజా సమస్యలను పరిష్కరించే మార్గంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందుంటారని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తీర్చుతున్న తీరు ప్రశాంసనీయమని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, యువనేత అందెమోహన్‌లు అన్నారు. మంగళవారం 11,12,13,14వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలినకు రావడంతో వారికి జరుగుతున్న అభివృద్ధి పనులను, ప్రజల సమస్యలను వివరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... మున్సిపల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేసునతన్న ఎమ్మెల్యే శంకర్ పనితీరు ప్రశంసనీయమని వారు కొనియాడారు. షాద్‌నగర్ పట్టణంలోని అన్ని వార్డులో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, అందులో భాగంగానే నేడు 11,12,13,14వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించి దిశా,నిర్దేశం చేశారని అన్నారు. పలు కాలనీల్లో లోవోల్టేజీ కరెంటు సమస్యలను తీర్చుతూ సుమారు 50 స్తంభాలను, సరిపడా కండక్టర్ వైర్లను అందజేయడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఇవేకాకకుండా అనేక సమస్యలతో వస్తున్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పరిష్కార మార్గం చూపిస్తున్నారని, ఇలాంటి ఎమ్మెల్యే మన నియోజకకవర్గంలో ఉండటం మన అదృష్టంమని వారు కొనియాడారు. అభివృద్ధి పనులకు పెద్దపీట వేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో స్థానిక నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావుకు ఘనస్వాగతం



మురారిపల్లి వద్ద బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావుకు ఘనస్వాగతం పలికిన బిజెపి నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 5, ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావుకు మురారిపల్లి గ్రామం వద్ద మేడ్చల్ జిల్లా నాయకులు, శామీర్‌పేట మండల బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం నగరం నుంచి శామీర్‌పేట రాజీవ్‌రహదారి మీదుగా కరీంనగర్ జిల్లాకు వెళ్తూ శామీర్‌పేట మండలం మురారిపల్లి గ్రామం వద్ద పలువురు జిల్లా బిజెపి నాయకులు, శామీర్‌పేట మండల బిజెపి నాయకులు పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. నగరం నుంచి కరీంనగర్ జిల్లాకు వెళ్తూ మురారిపల్లి బృందావన్ వద్ద మర్యాదపూర్వకంగా ఏర్పాటు చేసిన అల్పహారంను తీసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బిజెపి పలువురు నాయకులు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావును ఘనంగా సన్మానించారు. ఆ తరువాత ఆయన కరీంనగర్ జిల్లాకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, జిల్లా మాజీ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు జి.తిరుమలరెడ్డి, అమరం మోహన్‌రెడ్డి, వంగరి హృదయ్ కుమార్, ఫిలింబోర్డు మెంబర్ హైమావతిరెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, మాజీ అధ్యక్షులు కైర యాదగిరి, నాయకులు నీరుడి అశోక్‌కుమార్, తుంకి భాస్కర్, శ్రీకాంత్‌రెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్‌రెడ్డి, బోయిని శివ, నాయకులు పాల్గొన్నారు.

# కంచె తొలగిస్తాం.. ఉద్యానవనంగా మారుస్తాం

### -బూర్గుల నర్సింగరావు సోదరి, మాజీ ఎంపిటిసి సుమన హామీ
### -బూర్గుల దళితులకు కంచె నుండి విముక్తి
### -హలో షాద్‌నగర్ కథనానికి స్పందన

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు5) :** బూర్గుల రామకృష్ణారావు, నరసింగరావు కుటుంబంలో ఎవరు కూడా భూములు దానం చేశారే తప్ప ఆక్రమించలేదు.. ఈ భూమిలో మొక్కలు పెంచి ఉద్యానవనంగా మార్చాలన్నదే లక్ష్యం.. అంతే తప్ప దళితుల మార్గాన్ని ఆక్రమించడం కాదు.. ఉద్యానవనంగా మారుస్తాం.. కంచెను వెంటనే తొలగిస్తాం.. అని బూర్గుల నర్సింగరావు సోదరి సుమన హామీ ఇచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలో దళితులు నివాసం ఉండే ప్రాంతంలో భూమికి కంచె వేసి వారిని నడవకుండా చేసిన వైనంపై హలో షాద్‌నగర్ కథనాన్ని అందించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్రామాన్ని టీఎమ్మార్పీఎస్ నాయకుడు జంగయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, షాద్‌నగర్ కమ్యూనిస్టు నాయకులు ఎన్.రాజు, కేవీపీఎస్ నాయకులు సామెల్, తదితరులు గ్రామానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అయితే విషయం తెలుసుకొని గ్రామానికి చేరుకున్న బూర్గుల నర్సింగరావు సోదరి, గ్రామ మాజీ ఎంపీటీసీ సుమన మీడియాతో మాట్లాడారు. ఈ కంచెను వెంటనే తొలగిస్తున్నట్లు ప్రకటించారు. తన సోదరుడు నరసింహ్మారావు అక్కడి తమ భూమిలో చెట్లు పెంచి ఉద్యానవనంగా మార్చాలని అనుకున్నారని, కానీ ఆ కోరిక తీరకుండానే ఆయన కన్నుమూశారని వివరించారు. అయితే చెట్లు పశువుల పాలవుతాయనే ఉద్దేశంతో కంచె వేయడం జరిగింది తప్ప వేరే ఉద్దేశం లేదని ఆమె స్పష్టం చేశారు. దీనివల్ల దళితులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని



కంచెను తొలగిస్తున్న గ్రామస్థులు, దళిత సంఘాల నాయకులు

గుర్తించి వెంటనే తొలగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలో రైతు భవనానికి, గ్రంథాలయానికి తాము భూమి ఇచ్చినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా తాను అడగగానే ప్రగతి వెల్ఫేర్ సొసైటీ నుండి 500 గజాల స్థలాన్ని ఇచ్చారని అన్నారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లు నాటి ఉద్యానవనంగా మారుస్తామని స్పష్టం చేశారు. దానికి తన పెదనాన్న పెద్దమ్మలైన రామకిషన్‌రావు, అనంతలక్ష్మీ, లాలాదేవి పేర్లను పెడతానని పేర్కొన్నారు. దళితులకు జరిగిన ఈ అసౌకర్యం పట్ల తాను బాధపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావని ఆమె స్పష్టం చేశారు.

### కంచె తొలగించిన దళిత సంఘాల నాయకులు

బూర్గుల గ్రామంలో జరిగిన ఈ సంఘటనను పరిశీలించడానికి టీఎమ్మార్పీఎస్ నాయకుడు జంగయ్య, కాంగ్రెస్ నాయకులు సోలీపూర్ అనిల్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చెన్నయ్య, శ్రీశైలం, బిక్షపతి తదితరులు గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడో ఎన్నో ఏళ్ల క్రితం ఈ స్థలాన్ని గ్రామ కంఠానికి ఇచ్చారని, ఇప్పుడు దురుద్దేశంగా దళితులను నడవకుండా రహదారులు మూసి వేయడం మంచి పద్ధతి కాదని వారు పేర్కొన్నారు. దళితులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు బూర్గుల నర్సింగరావు సోదరి, మాజీ ఎంపీటీసీ సుమన కూడా ఈ అంశాన్ని సున్నితంగా చెప్పడం ఇతరులకు ఇబ్బంది కలిగిస్తుందంటే తీసివేయాలన్న నిర్ణయం తీసుకోవడంతో వెంటనే గ్రామస్థులు, దళిత సంఘాల నాయకుల అండతో కంచెను తొలగించారు. గ్రామ పెద్దలు వెంటకయ్య గౌడ్, శ్రీహరి, హరికృష్ణ, ఎల్లయ్య, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవాలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలి : జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 5, ప్రభాతవార్త :**

నోరు లేని మూగ జీవాలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు) సుదీర్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ , పశు వైద్య శాల ను, పశువుల దవాఖానాను ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షా కాలం ఉన్నందున నోరు లేని మూగ జీవాలకు డాక్టర్స్,సిబ్బంది అందరు అందుబాటులో ఉండి పశువులకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆదేశించారు. పశువులకు సంబంధించిన రిజిస్టర్ల ు చూసి ప్రతి రోజు ఎన్ని పశువులు ఆసుపత్రికి వస్తాయి, సిబ్బంది అందరు అందుబాటులో ఉంటున్నారా, డాక్టర్లు, సిబ్బంది అందరు సమయ పాలన పాటించాలని, ప్రతి రోజు ఆసుపత్రి కి తీసుకువచ్చే పశువులకు సరైన వైద్యం అందించాలని అన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్

## పోలీసులపై దుష్ప్రచారం తగదు : జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 5, ప్రభాతవార్త :**

దళిత సంఘాల నాయకులను అగౌరవ పరిచినట్లు పోలీసులపై దుష్ప్రచారం చేయడం తగదని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి అన్నారు. ఎస్సీ ఎస్టీల కేసుల పరిష్కారానికి చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నామని తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎస్పీ మాట్లాడుతూ తనను కలిసేందుకు వచ్చిన ప్రజాసంఘాలను అగౌరవ పరిచినట్లు చేస్తున్న తప్పుడు ప్రచారం నిరాధారమైనదని అన్నారు. అట్రాసిటీ కేసుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతతో వ్యవహరిస్తున్నామని గుర్తు చేశారు. నిస్పక్షపాతంగా కేసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పోలీసులపై ఎవరూ ప్రజల్లో అపోహ కల్గించవద్దని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కట్టదిట్టంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులకు గౌరవం ఇచ్చి వారి సమస్యలను శ్రద్ధగా వినడం తమ కర్తవ్యమన్నారు. ఎవరైనా పోలీసుస్టేషన్‌కు నేరుగా వెళ్లి న్యాయం రక్షణ పొందవచ్చని సూచించారు. అసత్య ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తమపై నమ్మకంతో బాధితులు నేరుగా రావాలని ఎస్పీ వివరించారు.

## సొసైటీ స్థలంలో ఫేజ్-2 కింద అభివృద్ధి పనులకు నిర్ణయం

-అల్వాల్ సిండికెట్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట గోపాల్‌రెడ్డి
-హకీంపేట్‌లో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశం

**శామీర్‌పేట, ఆగష్టు 5, ప్రభాతవార్త**

హకీంపేట్‌లోని అల్వాల్ సిండికెట్ రైతు సేవాసహకార సంఘంకు చెందిన ఖాళీ స్థలంలో ఫేజ్-2 కింద పలు అభివృద్ధి పనులు చేపట్టాలని సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకోవటం జరిగిందని అల్వాల్ సిండికెట్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట గోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని హకీంపేట్‌లోని అల్వాల్ సిండికెట్ రైతు సేవాసహకార సంఘం భవనంలో సంఘం సర్వసభ్య (మహాజన) చైర్మన్ తోట గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. దీనిలో సంఘంకు మహాజన సర్వసభ్య సమావేశంను పురస్కరించుకుని సంఘం వార్షిక నివేధిక బుక్‌ను చైర్మన్,వైస్‌చైర్మన్,డైరక్టర్లు,సభ్యులు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సర్వసభ్య సమావేశంలో వార్షిక నివేధికను సంఘం అధికారులు సభ్యులకు వినిపించారు. సంఘం లావాదేవీలను, సంఘం రుణాలు, వసూల్, ఆదాయం, వ్యయంకు సంబంధించి పలు వివరాలను అందజేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా సంఘంకు చెందిన ఖాళీ స్థలం మిగిలి ఉన్నందున దానిలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సర్వసభ్య (మహాజన) సమావేశంలో సంఘం చైర్మన్‌తో పాటు వైస్‌చైర్మన్ మేకల బాల్‌రాజ్‌ముదిరాజ్, డైరక్టర్లు చింతల మురళీకృష్ణారెడ్డి, తోట రత్నమాలరెడ్డి, డి.బాలమణి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, గోమారం రాజురెడ్డి, కూతాడి శారద, కె.చంద్రమోహన్‌రెడ్డి, చింతల శ్రీనికేతన్‌రెడ్డి, నాలిక యాదగిరి(మాజీ ఎంపిపి), తాడెం రమేశ్, సంఘం సభ్యులు బి.దయాసాగర్‌యాదవ్‌తో పాటు పలువురు సంఘ రైతు సభ్యులు, సంఘం ఎండి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



.హకీంపేట్‌లో జరిగిన అల్వాల్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో బుక్‌ను ఆవిష్కరించిన సొసైటీ చైర్మన్ తోట గోపాల్‌రెడ్డి, పాల్గొన్న వైస్‌చైర్మన్,డైరక్టర్లు,సభ్యుల దృశ్యం

## క్షయ వ్యాధికి మెరుగైన చికిత్స : డాక్టర్.అమూల్య ప్రియదర్శిని



గోకఫస్లావాద్ గ్రామంలో క్యాంపులో బాగంగా గ్రామస్తులతో వైద్యులు

**దౌల్తాబాద్,ఆగష్టు 5,ప్రభాతవార్త:**

క్షయవ్యాధి గ్రస్తులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని దౌల్తాబాద్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్.అమూల్య ప్రియదర్శిని అన్నారు. మంగళవారంరోజు దౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లావాద్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో పిహెచ్‌సి వైద్యాదికారిని అమూల్య ప్రియదర్శిని ఆద్వర్యంలో టిబి ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 182 మందిని పరీక్షించగా 22 మంది క్షయ వ్యాధి లక్షణాలు వున్నవారికి కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపి ఎక్స్-రే పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రఫీ,ఎంఎల్‌హెచ్‌పిలు మంజుల,మాధవి,ఎస్‌టీఎస్ రాహత్,ఎఎన్ఎంలు మంగమ్మ, అనురాధ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ రూరల్, ఆగష్టు 5, (ప్రభాతవార్త) :**

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనులను చేపట్టిన కాంట్రాక్టర్లకు, స్థానిక నేతలకు ఎమ్మెలల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. షాద్‌నగర్ మున్సిపల్‌ను ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిత్యం పట్టణంలోని వార్డుల్లో ప్రజలతో మమేకమై తిరుగుతున్నారు. అందులో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 11,12,13,14వ వార్డుల్లో స్థానిక నేతలైన బాబర్‌ఖాన్, అందెమోహన్, ముబారక్, జమ్మద్‌ఖాన్ తదితరులతో కలిసి అభివృద్ధి పనులను పర్యావేక్షించారు. ప్రభుత్వాసుపత్రి నుంచి స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల వరకు రూ.9 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు తాగునీటి, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించిన ఆయన ఆయా పనులు వెంటనే చేసేవిధంగా చూడాలని స్థానిక నేతలకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మున్సిపల్‌ను ఆదర్శ మున్సిపల్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంతర్గత రహదారులు, మంచినీటి సదుపాయలు, డ్రైనేజీ వ్యవస్థ, లోఓల్టేజీ కరెంటు సమస్యలువంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. సమస్యలు ఏం ఉన్నాయని ప్రజలనే అడిగి తెలుసుకుంటూ వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కంట్రాక్టర్లకు సూచించామని అన్నారు. అదేవిధంగా స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహితం సహకరించాలని, అప్పుడే అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అవుతాయని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, యువనేత అందెమోహన్, సీనియర్ నాయకులు ముబారక్, ఖదీర్, గంగ, బీరప్ప, సాయి, దిలీప్, రవి, మసూద్, శ్రీదేవి, భూషణ్, చిన్న, జయప్రకాష్, జావిద్, ఆర్.కృష్ణ, కొండు యాదయ్య, శ్రీను, రాజేందర్, లింగం, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్, తదితర పార్టీ నేతలు.

## ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**చేవెళ్ల, ఆగష్టు 5, ప్రభాతవార్త:** ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు అన్నారు. శంకర్ పల్లి మండల పరిధిలోని దొంతన్ పల్లిలోని ఐబీఎస్ కళాశాలలో మంగళవారం దీక్షారంభం ఓరియంటేషన్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్ భద్రత, ట్రాఫిక్ నియమాలపట్ల గౌరవం, బాధ్యతాయుతమైన పౌర ధర్మం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, గచ్చిబౌలీ సహకారంతో నిర్వహించబడింది. ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం, హెల్మెట్లు, సీటు బెల్టులను ధరించడం, వాహనం నడుపుతున్నప్పుడు ఫోన్ ఉపయోగాన్ని నివారించడం, రహదారి మీద అప్రమత్తంగా ఉండటంపై నొక్కి చెప్పారు. అలాగే బాధ్యతాయుతమైన పౌర ప్రవర్తన సమాజాన్ని మరింత భద్రతగా మార్చడంలో ఎలా సహాయపడుతుందన్న విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మస్తాన్ వాలి, వెంకటేష్, నవీన్ చారి, (ఇంచార్జ్ వైస్ చాన్స లర్) కోటిరెడ్డి, విజయ లక్ష్మి( రిజి స్ట్రార్ ), ( డైరెక్టర్ ఐబీఎస్) నారాయణ, అంజన మట్ట,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని హంగులతో హైస్కూల్ నిర్మాణం..

### రూ.2 కోట్ల పైచిలుకుతో త్వరలో నిర్మాణానికి శ్రీకారం.. ..



స్థానిక కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్.

**నందిగామ ఆగష్టు 5 ప్రభాతవార్త:**

తాను చదువుకున్న నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణానికి రూ.2 కోట్ల పైచిలుకతో అన్ని హంగులతో నిర్మాణం చేపట్టబోతున్నానని షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. నందిగామ కు వచ్చిన ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ కొమ్ముకృష్ణ తో మాట్లాడారు. హై స్కూల్ నిర్మాణాన్ని కార్పొరేట్ స్థాయిలో, అన్ని మోలిక సదుపాయాలతో నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు చదువులకు ఇబ్బందులు కలవకుండా త్వరలో ముహూర్తం ఖరారు చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్ ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై తపస్ నిరంతర పోరాటం



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య

**బొంరాస్‌పేట్, ఆగష్టు 5, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య అన్నారు. మంగళవారం తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చౌదర్పల్లి, ఏర్పుమల్ల, ఎన్కేపల్లి, రేగడి మైల్వార్, బురహన్ పూర్, దరికిందితండా పాఠశాలల్లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ భావాలు కల్గి ఉన్నఖి తపస్ లో చేరుటకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆసక్తి కనబరుస్తూ సభ్యత్వం తీసుకున్నారని ఆయన తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదురుకుంటున్న న్యాయమైన సమస్యలపై ఆయన మాట్లాడారు. పెండింగ్ బిల్లులు, ఉపాధ్యాయుల సర్దుబాటు, ఎఫ్‌ఆర్‌ఎస్ నమోదు, పీఆర్సి నివేదిక అమలు, ప్రమోషన్లను ప్రభుత్వం వెంటనే చేపట్టి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో రాజీ లేని పోరాటం తపస్ ఆద్వర్యంలో చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆ సంఘం మండల భాద్యులు వెంకటేష్, బాకారం చంద్ర శేఖర్, శ్రీప్రియ, అదర్స్ ,మహేష్, ప్రశాంత్ కుమార్, లావణ్య, శ్రీలత , భా ను, సుధ, పాల్గొన్నారు.

## వాలీ బాల్ పోటీల్లో మెడిసిటి కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు విజయం



ట్రోఫీను సాధించిన మెడిసిటి కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు

**మేడ్చల్, ఆగస్టు 5. ప్రభాతవార్త :** స్టూడెంట్ నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీలలో మెడిసిటి కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు ట్రోఫీ సాధించారు. ఈ నెల 2 న తేదీన సంగారెడ్డిలోని యం యన్ ఆర్ మెడికల్ కాలేజీ ఆవరణలో జరిగిన ఫైనల్స్ లో గెలుపొందిన మెడిసిటీ నర్సింగ్ కళాశాల విద్యార్థులు డా. విద్యుల్లత, డిప్యూటీ డైరెక్టర్, తెలంగాణా నర్సింగ్ కౌన్సిల్ వారి చేతుల మీదుగా ట్రోఫీ అందుకొన్నారు. అనంతరం మంగళవారం ఉదయం కళాశాలకు తిరిగివచ్చిన విజేత విద్యార్థులు ప్రొఫెసర్ శివరామకృష్ణ, ప్రెసిడెంట్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ మరియు డా. సి మల్లికార్జున రెడ్డి, డైరెక్టర్ అకడమిక్స్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ను మెడిసిటీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. హైమావతి శ్రీరాముల మరియు కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, కోచ్ జి శివారెడ్డిల నేతృత్వంలో కలసి అభినందనలు అందుకొన్నారు. ఈ సందర్భంగా ట్రోఫీలో అత్యున్నత ప్రతిభ చూపించిన విద్యార్థులను ప్రొఫసర్ శివరామకృష్ణ అభినందిస్తూ విద్యార్థులు చదువులలోనే కాకుండా తమకు ఇష్టమైన కార్యకలాపాలలో కూడా ప్రతిభ కనపరచడానికి ముందంజలో ఉండాలని సూచించారు. ఆటల ద్వారా ఆరోగ్యమే కాకుండా మంచి నాయకత్వ లక్షణాలు కూడా అలవడుతాయని ఈ ప్రతిభను భవిష్యత్తులో కనపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శివరామకృష్ణ, ప్రెసిడెంట్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ డా. సి మల్లికార్జున రెడ్డి, డైరెక్టర్ అకడమిక్స్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ డా. హైమావతి శ్రీరాముల, ప్రిన్సిపాల్ ,మెడిసిటీ నర్సింగ్ కళాశాల జి శివారెడ్డి, కోచ్, కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తో పాటూ మహమ్మద్ కైఫ్ నేతృత్వంలోని టీం బృంద సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే మానవ మనుగడ



నందిగామలో మొక్కలు నాటుతున్న శివాజీ సభ్యులు.

**నందిగామ ఆగష్టు 5 ప్రభాతవార్త;**

మానవ పశుపక్షాదులకు.. సమస్త జంతు జీవరాసులకు ప్రాణవాయువు ఇచ్చే మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని నందిగామ మండల శివాజీ యూత్ క్లబ్ సభ్యులు సార రవికుమార్ గౌడ్ అన్నారు, మంగళవారం ఆయన నందిగామ మండల కేంద్రం లోమొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ క్లబ్ సభ్యులు ఎదిరే శ్రీహరి గౌడ్, వెంకటేష్ గౌడ్, తదితరులున్నారు.



బస్తీ దవాఖానలో వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ హైమావతి

## ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎలాంటి వ్యాధికైనా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని, ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని కెసిఆర్‌నగర్ బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ హైమావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరుపట్టిక, ఓపి,రిజిస్టర్, లీవ్ లెటర్‌లను పరిశీలించారు. సమయానికి విధులకు హాజరు కాకుండా గైర్హాజరైన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్‌ఓను ఆదేశించారు. రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరుపై ఆరా తీశారు.

## వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి



ఎంఇవోకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** పిల్లల చదువులకు అంతరాయం కలిగే వర్క్ అడ్జస్‌మెంట్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కొమురవెల్లి విద్యా కమిటీ మాజీ చైర్మన్ మంకాల సతీష్ అన్నారు. మంగళవారం ఎంఇవోకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాల కొమురవెల్లిలో చేరారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉపాధ్యాయులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జాతర సమయంలో వలస వచ్చిన వారి పిల్లలు 10 నుంచి 20 మంది అడ్మిషన్ తీసుకుంటున్నారని తెలిపారు. ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్‌మెంట్ ఉత్తర్వుల పేరుతో వేరే పాఠశాలకు పంపించాలని ప్రయత్నం చేస్తే సహించేదిలేదని మంకాల సతీష్ తెలిపారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**పార్టీ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్**



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

**అక్కన్నపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలోని గాజుల రామారంలో నిర్వహించబోయే సిపిఐ పార్టీ నాలుగవ మహ సభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ముల భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున మండల కేంద్రంలో తమ పార్టీ శ్రేణులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. దేశంలో 100 ఏండ్లు నిండిన చరిత్ర గల పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. నాడు దేశ స్వతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటాలు చేయడం మొదలు నేడు సమ సమాజ నిర్మాణం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడల వనేష్, నాయకులు మొండయ్య, రాజు, రవిందర్, గంగయ్య, బాబు, శ్రీనివాస్, చంద్రమౌళి, మల్లయ్య, కొమురయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన కాంగ్రెస్, బిఆర్ఎస్



సీతారాంపల్లిలో కరపత్రాలు, స్టిక్కర్స్ అందజేస్తున్న బిజెపి నాయకులు

**వర్గల్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజల నమ్మకాన్ని కోల్పోయాయని బిజెపి నాయకులు, వర్గల్ మండల ప్రభారి యెల్లు రాంరెడ్డి అన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సీతారాంపల్లి గ్రామంలో పోలింగ్ బూత్ బైటక్, మహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలింగ్ బూత్ బైటక్‌లో భాగంగా కమిటీ నిర్మాణ క్రమంలో గ్రామ బిజెపి శ్రేణుల నిర్ణయం ప్రకారం బూత్ అధ్యక్షులుగా రేణుదాస్‌ను ఎన్నుకున్నారు. మహ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గ్రామంలోని హనుమాన్‌ను దర్శించుకొని బూత్ అధ్యక్షునితో కలిసి ప్రతి ఇంటికి డోర్ స్టిక్కర్స్, కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ఇంటి యజమాని మొబైల్ ఫోన్ నుండి బిజెపికి మద్దతుగా 9240015366 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ సందర్భంగా యెల్లు రాంరెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం ఖాయమన్నారు. బిసి రిజర్వేషన్లకు బిజెపి కట్టుబడి ఉందని, రిజర్వేషన్ పేరుతో బిసిలకు అన్యాయం చేస్తే బిజెపి ఊరుకోదన్నారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, మాజీ బూత్ అధ్యక్షుడు రామాంజనేయులు, శ్రీకాంత్, పవన్, భాస్కర్, కృష్ణ, శంకర్, మహేష్, శ్రీనివాస్, మధు, కిష్టయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

## దళిత నాయకునిపై దాడిపట్ల ఖండన

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో ఈనెల 3వ తేదీన జరిగిన రేషన్‌కార్డుల పంపిణీలో కొమ్ము విజయ్‌కుమార్‌ను మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కులం పేరుతో దూషించడంతో పాటు అసభ్య పదజాలంతో దాడిచేశారని, అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికీ అతన్ని అరెస్ట్ చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. దళిత నాయకుల ఎదుగుదలను ఓర్వలేకనే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే నర్సారెడ్డిని అరెస్ట్ చేయకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఉబ్బని ఆంజనేయులు, మైస రాములు, పొన్నాల కుమార్, పోసాన్‌పల్లి రాజు, మొండి రమేష్, ఎన్నెల్లి స్వామి, ముంద్రాతి కృష్ణ, బూర్గుపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

# డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. హైదారాబాద్ తెలంగాణ భవన్‌లో మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు నిర్వహించిన కాళేశ్వరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్క్రీన్ ఏర్పాటుచేసి జిల్లాలోని పార్టీ శ్రేణులు వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కారు హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించన తర్వాతనే రైతులకు సాగునీరు అందిందన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన 20 నెలలు కావస్తున్న ప్రజలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరవేసి కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం చెప్పాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌నాయకులు కాళేశ్వరం, కెసిఆర్ కుటుంబంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కెసిఆర్, హరీష్‌రావులను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెలే ఒడితల సతీష్‌కుమార్ మాట్లాడుతూ నీటిపారులశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్ని అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

హరీష్‌రావు ప్రజెంటేషన్ తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు విలువ తెలిసిందన్నారు. కెసిఆర్ ప్రతి ఇంటికి తాగునీరు, రైతులకు సాగునీరు అందించారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గౌరవెల్లి ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరానికి నీరు అందించలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను మట్టి కరిపిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, పార్టీ నాయకులు వేలేటి రాధా కృష్ణ శర్మ, కూర మాణిక్యరెడ్డి, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, మారెడ్డి రవీందర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను వీక్షిస్తున్న పార్టీ శ్రేణులు

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తా : ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్ ఆగస్టు 5, ప్రభాతవార్త:** నమస్తే నర్సాపూర్ కార్యక్రమం ద్వారా ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవురా రాజిరెడ్డి అన్నారు. 'నమస్తే నర్సాపూర్'లో భాగంగా మంగళవారం నర్సాపూర్‌లోని 9 ,10 వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి ఆదరణ ఎంతో లభిస్తుందని రానున్న రోజుల్లో మరెన్నో ఇలాంటి మంచి కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కృషి చేస్తూ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా ,మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్ ,పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు రిజ్వాన్,ఉదయ్ కుమార్, విజయ్ కుమార్ యాదవ్ ,హరీష్ వర్ధన్ ,కుమ్మరి నాగేష్, కుమ్మరి సురేష్, హబీబ్ ఖాన్ ,ఎద్దు మల్లేష్ యాదవ్, మాచునూరి శ్రీశైలం యాదవ్, రవిశంకర్, రసన్, రశీద్, బిక్షపతి గౌడ్ ,సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

**నర్సాపూర్ ఆగస్టు 5, ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించాలని అంగన్వాడి టీచర్ పాపారాణి అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. ముర్రుపాలతో పాటు బిడ్డ పిల్లలు ఎదిగే కొద్ది పౌష్టికాహారం అందించాలని ఆమె సూచించారు. పిల్లలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, ఆశా వర్కర్ వెంకటలక్ష్మి ్మ, ఆయా వీరమ్మ, గర్భిణీ, బాలింతలు ఉన్నారు.

## ఫ్రీ ప్రైమరీ స్కూల్లో బోధనా సిబ్బంది నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం : ఎంఇవో

**నర్సాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 2లో ఫ్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో బోధన సిబ్బంది తాత్కాలిక పద్ధతిన నియమించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి తారాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఫ్రీ ప్రైమరీ స్కూల్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 2025.. 26 విద్యాసంవత్సరానికి గాను ఈ స్కూల్లో చేరబోయే విద్యార్థులు నాలుగు సంవత్సరాల వయసు పైబడిన పిల్లలు ఈ ఫ్రీ ప్రైమరీ స్కూల్లో చేరడానికి అవకాశం ఉందన్నారు. ఫ్రీ ప్రైమరీ స్కూల్లో చేరే బోయ విద్యార్థులు అర్హత పత్రాలు,ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలు ఫోన్ నెంబర్లు, సరి అయిన పత్రాలతో పాఠశాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అంతేగాక ఈ ఫ్రీ ప్రైమరీస్కూల్లో పాఠ్యాంశాలు బోధించడానికి గాను బోధన సిబ్బంది ఇన్స్ట్రక్టర్స్ నియామకం చేపడుతున్న నేపథ్యంలో ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ మేరకు బోధన సిబ్బంది ఇన్స్ట్రక్టర్స్ నియామకానికి అభ్యర్థులు ఇంటర్మీడియట్, ఈసీసీఈ, డీఎడ్ విద్యా అర్హతలు కలిగి ఉండాలని, 18 నుండి 44 సంవత్సరాల వయసు ఉన్న అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఇందుకుగాను తాత్కాలిక పద్ధతిలో పది నెలల పాటు కొనసాగుతుండగా ఎనిమిది వేల గౌరవ వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 8వ తేదీ వరకు ఏంఈఓ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ అవరాశాన్ని అర్హత గల అబ్యర్థులు సదాకవనియోగం చేసుకోవాలని ఎంఈవో తారాసింగ్ అన్నారు.

## ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిఎం ఫొటో పెట్టాల్సిందే

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 5,ప్రభాతవార్త :** ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి ఫోటో పెట్టి తీరాల్సిందేనని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డి ఫొటో ఏర్పాటు చేస్తామన్నారు. సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సిఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు చేస్తే దాడి చేశారని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మాట్లాడడం సరికాదన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి సర్కారు నిధులు కేటాయిస్తుందని నిధుల మంజూరుకి నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్‌లో అవినీతి జరుగుతుందని స్వయన బిఆర్ఎస్ కౌన్సిలర్లే ఆరోపణలు చేయడంతో పాటు పై అధికారులతో పాటు ఎసిబికి ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. సిద్దిపేట మున్సిపల్‌లో జరుగుతున్న అవినీతిని సాక్ష్యలతో సహా త్వరలోనే ఎసిబికి ఫిర్యాదు చేస్తామన్నారు. సిద్దిపేటలో ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మాట్లాడడం సరికాదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పిజి సిఆర్‌టి పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**నర్సాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామ సమీపంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీ సిఆర్‌టి(బాటనీ) పోస్ట్‌కు అర్హతగల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల ప్రత్యేక అధికారి శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాలలో పి జి సి ఆర్ టి (బాటనీ) పోస్టు ఖాళీగా ఉన్నందున ఈ పోస్ట్ నియామకానికి పీజీ, బి.ఎడ్ అర్హత కలిగి ఉండాలన్నారు. పీజీలో బాటనీ సబ్జెక్ట్, బిఈడి లో టెట్ అర్హత కలిగి ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ మేరకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 6 మరియు 7వ తేదీల్లో పాఠశాలలో సంబంధిత సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవచ్చని కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి శ్వేత తెలిపారు.

## విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 5, ప్రభాతవార్త :** విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి,. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ పి ఎస్ నాయకులు కొండయ్య,లక్ష్మయ్యయాదవ్, అశోక్, సోమశేఖర్, బి.సాయిలు, అనుముల రామచందర్, రాములు, పి శ్రీనివాసరావు, ఎం. సువర్ణ, కాశీనాథ్, సంజీవయ్య, రాజారెడ్డి,నాజర్ పటేల్, విజయ ాస్కర్, జనార్ధన్ రెడ్డి, జీవన్ రావు, బుచ్చయ్య, నాగేశ్వర్, గోవింద్, బాబూరావు, బానోతు రవీందర్, మల్లికార్జున్, సుమలత, నర్సింలు, ఎం.శామయ్య, కమ్రోద్దీన్, బి.అరుణశ్రీ, ఏం అమరేశ్వరి, జి. వైశాలి, జగన్నాథ్, మేకల శ్రీనివాస్, అనురాధ, బి. సాయి తేజ, విఠల్, చందర్ రాథోడ్, దేవేందర్, సురేష్, సౌభాగ్య, నాగమణి, ప్రశాంత్, అశోక్, మోసీన్, మధుసూదన్, బసవరాజ్, రాజు, సైమన్ పాల్గొన్నారు.

## ఆధార్ బేస్ నుంచి ఫీల్డ్‌సిబ్బందికి మినహాయింపు ఇవ్వాలి

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** వైద్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ సిబ్బందిని ఆధార్ బేస్ నుంచి మినహాయించాలని డిమాండ్ చేస్తూ డిఎంఅండ్‌హెచ్ఓ నాగనిర్మలకు మంగళవారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆరోగ్య శాఖలో పనిచేసే ఫీల్డ్ సిబ్బందిని ఆధార్‌బేస్ అటెండెన్స్ వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. మంగళవారం సంగారెడ్డిలోనని జిల్లా వైద్య శాఖ కార్యాలయం ముందు వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఫీల్డ్ సిబ్బందిని ఆధార్ బేస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని అబాస్‌ట్రగుల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా వైద్యఅధికారి నాగనిర్మలకు వినతి పత్రం అందచేశారు. ఆబాస్ అటెండెన్స్ కోసం ఆరోగ్య కేంద్రాలకు వెళ్లేందుకు ప్రభుత్వం వాహనాలను అందచేయాలన్నారు. ప్రభుత్వం సెల్‌ఫోన్‌లు అందించి ఇంటర్నెట్ బ్యాలెన్స్ వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆబాస్ ట్రగుల్ జిల్లా కమిటి అధ్యక్షులుటి సుధాకర్, ప్రధాన కార్యదర్శి టి పురుషోత్తం, జేబి కిషన్‌నాయక్, జిల్లా నాయకులు భాస్కర్, గుండయ్య,ముంతాజ్ సుగుణాకర్, శాంత, వినోద, నాజీ, నిర్మల, మల్లికార్జున్, పాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిఇఓ కార్యాలయం ఎదుట సిపిఐ ఆందోళన

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 5, ప్రభాతవార్త:** బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఉపాధ్యాయునిపై కఠినమైన చర్య తీసుకోవడంతోపాటు, సెయింట్ ఆంథోని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి లోని జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పాఠశాల యాజమాన్యం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి మం ఏ. రెహమాన్ మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఇంగ్లీష్ టీచర్ వినయ్ పై నిర్భయ చట్టం మరియు పోక్సో ఆక్ట్ కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలి, గతంలో కూడా అదే విద్యాసంస్థలో శరీర విద్య బోధకుడు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డాడని అయినప్పటికీ విద్యా సంస్థ యజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చింత గంగయ్య, బోయ పాండు, మహబూబ్,మున్నా,అసద్, శ్రీనివాస్, బాబు జగ్జీవన్ రామ్ సమతా సైనిక్ దళ్ జిల్లా కార్యదర్శి .వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**వట్‌పల్లి, ఆగస్టు 5(ప్రభాతవార్త):** మమనూర్ మండలం ఉసిరికపల్లిలోని దుర్గమ్మ వాగు వద్ద ఓ యువకుడు అనుమానస్పదంగా మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వట్‌పల్లి మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన తేజ(23) కనిపించడం లేదని కుటుంబ సభ్యులు సోమవారంనాడు వట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు అయింది. మంగళవారం వాగువద్ద తేజ మృత దేహాన్ని గుర్తించిన పోలీసులకు సమాచార

# మార్కెట్ సముదాయం నిరుపయోగమేనా...!?

**భారతీయ కిసాన్ సంగ్ డివిజన్ ఇంచార్జీ వేణుగోపాల్‌రావు**



నిరుపయోగంగా ఉన్న మార్కెట్ సముదాయం

**హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త**

హుస్నాబాద్‌లో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మార్కెట్ సముదాయం ఇప్పటి వరకు ఎందుకు నిరుపయోగంగా ఉంచుతున్నారని భారతీయ కిసాన్ సంగ్ హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన కూరగాయల మార్కెట్, ఫంక్షన్‌హాల్‌లు పూర్తై స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించి ఉపయోగించకుండా ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారో అర్థం కావడంలేదన్నారు. హుస్నాబాద్‌లో కూరగాయలు అమ్మేందుకు మార్కెట్ లేకపోవడంతో రైతులు, వ్యాపారులు రోడ్లకు ఇరువైపులా కూర్చుని కూరగాయలు విక్రయిస్తున్నారని, రోడ్లపై ఉండే చెత్త, దుమ్ము పడిన కూరగాయలు కొనుగోలు చేసుకుని వండుకుని తింటున్న ప్రజలకు అనారోగ్య సమస్యలతో బాదపడుతుంటే కూరగాయలు కొనేందుకు వచ్చిన వ్యక్తుల వాహనాలకు రోడ్లపైనే పార్కింగ్ చేస్తుండడంతో వాహణ దారులు ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కనీసం మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డికి ఫోన్ చేస్తే అందుబాటులోకి రావడం లేదని, కార్యదర్శికి ఫోన్ చేసే తాను ఇన్‌చార్జీగా కొనసాగుతున్నానంటున్నారని వాపోయారు.

ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్‌లు వెంటనే స్పందించి కోట్లు పెట్టి కట్టించిన మార్కెట్, ఫంక్షన్‌హాల్‌లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

## శిశువుకు దివ్య ఔషధం ముర్రుపాలు

**-ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ**

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించినట్లయితే దివ్య ఔషధంలా పనిచేస్తాయని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ తల్లి పాలు శిశువుకు అమృత తుల్యమని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ సరిత మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు, బాలింతలకు ప్రతిరోజు పాలు,పౌష్టికాహారం ఇస్తున్నామన్నారు. శిశువుకు ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఉపాధ్యక్షుడు డాక్టర్ కుమారస్వామి, మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శైలజలు మాట్లాడుతూ తల్లికి, బిడ్డకు ప్రేమానురాగాలు బలోపేతం చేస్తాయన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలకు పండ్లు, బిస్కెట్లు, పల్లిపట్టీలు, నువ్వుల ముద్దలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రాము, పీడియాట్రిషన్ డాక్టర్ సాయికిరణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ మంజుల, డాక్టర్ సుజాత, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్, రజిత, హెడ్ నర్స్ వకులాదేవి, నర్సింగ్ ఆఫీసర్స్ షకీరా, మయూరి, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాలలో ఘనంగా తల్లిపాల వారోత్సరాలు

**హుస్నాబాద్ రూరల్/ కోహెడ, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని కోహెడ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ సిడిపివో జయప్రద ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు ఇప్పించాలని, తద్వార బిడ్డకు వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కవిత, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి విభాగం ఉపాధ్యక్షులు చింతకింది శంకర్, గ్రామ కార్యదర్శి రేగుల తిరుపతి ఉన్నారు.

## పేదలకు సేవ చేయడమే లక్ష్యం

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** పేదలకు సేవ చేయడమే ఆర్య వైశ్య సంఘం లక్ష్యమని నాచారం దేవాలయ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతిలు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహకారంతో ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని,మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కొండ పోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఇటిక్యాల చంద్రశేఖర్, మాజీసర్పంచ్ మల్యాల భద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కైలాస ప్రశాంత్, సిద్ది రామచంద్రం, జిల్లా రాములు, నోముల మహేందర్, ఉమేష్ పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : సిఐ

**అక్కన్నపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హుస్నాబాద్ సిఐ కొండ్ర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, మహిళలకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు అకతాయిల అల్లర్లు, పొగడ్తలకు పడిపోయి మోసపోవద్దన్నారు. ప్రతీ ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నేరానికి గురైతే 1930కు వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలు వేదింపులకు గురైతే 112, 8712667434 నంబర్‌కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత, షీటీం బృందం సదయ్య, ప్రశాంతి, స్వప్న, కృష్ణ ఉన్నారు.

## తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని చదువుకోవాలి : ఎస్ఐ

**మర్కుక్, ఆగస్టు 5 (ప్రభాతవార్త):** విద్యార్థులు తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకొని చదువుకోవాలని మర్కుక్ ఎస్ఐ దామోదర్ సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని చేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని, మంచిగా చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, సైబర్ నేరాల బారిన పడవద్దని సూచించారు. గుడ్ టచ్, బాడ్ టచ్, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, రోడ్డు నిబంధనలు, మైనర్ డ్రైవింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా అవహేళనగా మాట్లాడితే విద్యార్థినిలు డయల్ 100 లేదా సిద్దిపేట షీటీమ్ నెం.8712667434 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్‌కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొల్చారం, ఆగస్టు5 (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రావణ్ కుమార్ రెడ్డిఅన్నారు.జన సురక్షలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జన్‌ధన్,యోజన అకౌంటు,అటల్ పెన్షన్ యోజన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ డిజిటల్ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఏటీఎం, ఫోన్పే గూగుల్పే, లాంటి లావాదేవీలను కొనసాగిస్తు ఆర్థిక నేరగాళ్ల ఎలాంటి మోసపురితమైన ప్రణాళికలు రచిస్తున్నారని వీటిపై అప్రమత్తంగా ఉండాలని ఎవరికి ఎలాంటి బ్యాంకు వివరాల ను ఓటీపీలను చెప్పకూడదని ఒకవేళ ఏదైనా అనుకోకుండా మోసపోయి అకౌంట్ నుంచి డబ్బులు వెళ్లిపోయి ఉంటే తెలుసుకున్న వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమ లో కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, బ్యాంక్ అధికారులు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ ఆసిఫ్, ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు సీజ్

**కొండపాక, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకున్న సిద్దిపేట జిల్లా టాస్క్‌పోర్స్ సిఐ శ్రీధర్, గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వెలికట్ట గ్రామానికి చెందిన కొంత మంది అక్రమర్కులు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా వెలికట్ట వాగు నుండి మంగళవారం ఇసుకను తరలిస్తుండగా టాస్క్‌పోర్స్ సిఐ, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్‌తో కలిసి ఇసుకను తరలిస్తున్న 5 ట్రాక్టర్‌లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌పోర్స్ అధికారులు సంబంధిత కాగితలను పరిశీలించగా 5వ నెలలో రెవెన్యూ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్లుగా వారు కాగితాలను చూపించారు. కాగా 5వ నెలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ప్రభుత్వం ప్రకటించనేలేదు. కాని ట్రాక్టర్‌ల యాజమానులు మాత్రం 5వ నెలలో తీసుకున్న అనుమతి పత్రాలను చూపిచడం చర్చనీయంశం అయ్యింది. ఈ సందర్భంగా టాస్క్‌పోర్స్ సిఐ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా జిల్లాలో ఎక్కడైన అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న 5 ట్రాక్టర్‌లను కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అక్రమ ఇసుక తరలింపు ట్రాక్టర్‌లను పట్టుకున్నారు కాని అ అక్రమ ఇసుక తరలింపు వెనుక ఉన్న అసలైన సూత్రదారులను గుర్తించలేకపోయారు. వెలికట్ట వాగు నుండి ఇసుకను తరలించలంటే తప్పకుండా కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు డబ్బులు ఇవ్వల్సిందేనని ట్రాక్టర్‌ల యాజమానలు వాపోయారు. అట్టి వ్యక్తులకు డబ్బులు ముట్టకపోతే వాగు నుండి గంప ఇసుకను కూడా తీయలేమాని అ పరిణమాలు వేరే ఉంటాయని గ్రామ ప్రజలు, ట్రాక్టర్ యాజమానులు భయపడుతు చెప్పడం కొసమెరుపు.



టాస్క్‌పోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న అక్రమ ఇసుక ట్రాక్టర్‌లు

# రైతు మహాధర్నాను విజయవంతం చేయండి

**మెదక్ టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఈనెల 7న మెదక్ కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద రైతు మహా ధర్నాను చేపట్టనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరవుతారన్నారు. ఈసందర్భంగా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించే స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ రుణమాఫీ చేయలేదు, సన్న వడ్లకు బోనస్ ఇవ్వలేదు, రైతు భరోసాను రైతులకు ఇంకా పూర్తి చేయలేదు, దీనికి నిరసనగా రైతులతో కలిసి రైతు మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో రుణమాఫీ కానటువంటి రైతులందరూ ఈ ధర్నా లో పాల్గొని ప్రభుత్వానికి తమ డిమాండ్ తెలియజేయాలని అన్నారు. రైతు మహా ధర్నా లో మెదక్ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు తమ గ్రామాలలో, పట్టణాల్లో రుణమాఫీ కానీ రైతులను తీసుకొనివచ్చి రైతు మహా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి


ధర్నా స్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి. ఎమ్మెల్యే సునీతారెడ్డి


ప్రజెంటేషన్‌ను వీక్షిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## పవర్ ప్రజెంటేషన్ వీక్షిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**మెదక్ టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీష్‌రావు ఇస్తున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా లైవ్ టెలికాస్ట్‌ను మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి వీక్షించారు. ఈ కార్యక్రమంలో లావణ్య రెడ్డి, చంద్ర గౌడ్, మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మెదక్ నర్సాపూర్ నియోజకవర్గంలోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సమస్యలను త్వరగా పరిష్కరించాలి : ఆర్డీవో


తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ రమాదేవి

**పాపన్నపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** భూభారతి సమస్యలను త్వరగా పరిష్కరించాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. భూభారతిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలగురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యల పూర్వాపరాలు తెలుసుకొని, ఆధారాలు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, సిబ్బంది ఉన్నారు.

నల్లవాగు ప్రాజెక్టు కుడికాలువ

## మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే


కుడికాలువ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కల్హేర్ మండలం కిష్టపూర్ గ్రామ శివారులోని నల్లవాగు ప్రాజెక్టు కుడికాలువ మరమ్మతు పనులను (పూడిక తీత) మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డితో రైతులు మాట్లాడుతూ గత పదేళ్లుగా కాలువ గురించి పట్టించుకున్న నాథులే కరువయ్యారని విచారం వ్యక్తం చేశారు. కాలువ మరమ్మతు పనులు తూతూ మంత్రంగా నిర్వహించి గత పాలకులు బిల్లులను దోచుకున్నారని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి హయాంలో కాలువలు మరమ్మత్తులకు నోచుకున్నాయని, తిరిగి కాంగ్రెస్ హాయంలోనే కాలువలు మరమ్మత్తులకు నోచుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, వినోద్ పాటిల్, మల్లారెడ్డి తుకారం, కృష్ణ ముదిరాజ్, మల్లారెడ్డి విఠల్, నరసయ్య, నాగయ్య, బిందాస్, రైతులు పాల్గొన్నారు.

### పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన...

**సిర్గాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు. సోమవారం సిర్గాపూర్‌లోని రైతువేదికలో కొత్త రేషన్‌కార్డులను, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి బేస్మెంట్ బిల్లుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డును అందించన పాపాన పోలేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్,ఎంపిడిఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల మహిళాలబ్ధిదారులు, రేషన్ కార్డు లబ్దిదారులు పాల్గొన్నారు.

## నక్షబాటలో రైతులకు దారి


నక్షబాటలో రైతులకు దారి చూపిస్తున్న రెవిన్యూ అధికారులు

**కంది, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోన వడ్డెనగూడ గ్రామ శివారులోని పలు సర్వే నంబర్‌ల గుండా ఉన్న నక్ష బాట నుంచి రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు మంగళవారం రెవిన్యూ అధికారులు దారి చూపించారు. జులై 29న వడ్డనగూడ తండా వాసఉలు నక్షబాటను కబ్జా చేశారని, తమకు దారి లేకుండా పోయిందని సంఘటన స్థలంలో ధర్నా చేయడంతోపాటు జిల్లా కలెక్టర్‌కు సమస్య పరిష్కారినికి వినతి పత్రం సైతం అందించిన విషయం పాఠకులకు విధితమే. మంగళవారం రెవిన్యూ అధికారులు ఆర్ఐ రంగయ్య, సర్వేయర్ కోటేశ్వర్‌రావు నక్షబాటను కబ్జా చేసిన దారిని కబ్జా కోరల్లో నుంచి విడిపించి రైతులకు దారి చూపించారు.

### అనాథ బాలికను గురుకులంలో చేర్పించిన తహసీల్దార్

**నాగల్‌గిద్ద, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరస్‌గుత్తిలోని గిరిజన గురుకుల(బాలికల) పాఠశాలలో మంగళవారం తహసీల్దార్ కిషన్ నాయక్ తండాకు చెందిన అనాథ బాలిక సింధును పాఠశాలలో చేర్పించారు. సింధూ తల్లిదండ్రులు జాదవ్ గణపతి, సునీతలు గతంలోనే తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. బాలిక సింధూకు చదువుకోవాలన్న ఆకాంక్ష ఉండటంతో అధికారులు 6వ తరగతిలో చేర్పించారు.


అనాథ బాలిక సింధూను గురుకుల పాఠశాలలో చేర్పిస్తున్న తహసీల్దార్

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నాయిపల్లి లో మంగళవారం జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల శాఖ ఆదేశాను సారం తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, మొక్కలను నాటి, వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పాటల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమం లో శివోల్ల క్రిష్ణ, ఆస రామారావు, ఎల్లయ్య, నర్సయ్య, సిద్దులు, ఎల్లయ్య, శేఖర్, విజయలక్ష్మీ, కారంగుల మాధవి, తదితరులు పాల్గోన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలి

ఎంపిడిఓ శంకర్


మాట్లాడుతున్న ఎంపిడిఓ శంకర్

**చౌటకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరు సద్వినియోగం చేసుకునేలా పంచాయితీ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన చౌటకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఓ ప్రత్యేకంగా సమావేశం అయి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పొందిన సకాలం లో ఇండ్లను నిర్మించుకునేలా చూడాలన్నారు. ప్రైమినిష్టర్ ఆవాస్ యోజన యాప్లఓ ఇందిరమ్మ ఇండ్ల మంజరు అయిన వారి వివరాలను నమోదు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను పురష్కరించుకుని వార్డుల వారిగా ఓటరు జాబితాను సిద్దం చేసి అందచేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు నిత్యం గ్రామ పంచాయితీకి 10గంటల లోపు చేరుకుని హాజరు ఇవ్వాలన్నారు. బోగస్ అటెండెన్స్ ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో పిఎఐ డాటా పూర్తి చేసి ఆన్‌లైన్ చేయాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### ఇల్లు కూలిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

**రామచంద్రాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణంలో సోమవారం కురిసిన భారీ వర్షానికి ఓ ఇల్లు పోవడంతో కుటుంబ సభ్యులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఇల్లు కూలిపోవడంతో కుటుంబ సభ్యులు అమరమ్మా, దప్పు సురేష్, దప్పు అరుణ వారి చిన్నారులు అవస్థల్లో ఉన్నట్లు తెలుసుకున్న బలరాం కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు కొంత నగదును అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సూచించారు. పేదలకు ఆపన్నహస్తం అందించడంలో శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని బలరాం తెలిపారు.

### సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు అత్యవసరం

**సిర్గాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జువేరియా బేగం అన్నారు. మంగళవారం వైద్య సిబ్బందికి డాక్టర్ పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా మసులుకోవాలని, రక్త పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు పంపిణికి సిద్దంగా ఉన్నాయన్నారు. వైద్య సబ్ సెంటర్‌లలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణి స్త్రీలు నెలకు రెండు పర్యాయాలు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆశా వర్కర్‌ల వద్ద మందులు అందుబాటులో ఉంటాయన్నారు.


వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న పిహెచ్‌సి డాక్టర్ జువేరియా బేగం


మాట్లాడుతున్న బిసి జెఎసి నాయకులు

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

బిసి జెఎసి నాయకులు

**మునిపల్లి, ఆగస్టు 5(ప్రభాతవార్త):** బీసీలకు విద్య ఉద్యోగ. రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్చార్జ్ రమేష్‌యాదవ్, సామాజికవేత్త డా. కోట ధన్‌రాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మునిపల్లి మండలం బుదేరలో విలేకర్లతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎటువంటి కులగణ జనగణన లేకుండా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ పేరుతో 6 శాతం లేని వర్గాలకు 10 శాతం విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించిందన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాలలో ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు విద్య ఉద్యోగ. రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి.గడపగడపకు బీసీ బహుజన నినాదం తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.జిల్లావ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరూ కలి సిరాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు సిద్ధంకావాలని వారు పిలుపునిచ్చారు.

## ప్రజా శాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

ఎస్ఐ నరేష్

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** ప్రజాశాంతికి భంగం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని కోహీర్ పోలీసు ఠాణా ఎస్ఐ నరేష్ హెచ్చరించారు. పోలీసు ఠాణా పరిధిలోని 30 మంది రౌడీ షీటర్లకు మంగళవారం ఠాణా ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సాహించినా కఠిన చర్యలు తప్పవన్నారు. అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వారిపై నిఘా ఉంటుందని గుర్తు చేశారు. సత్‌ప్రవర్తనతో మెలిగిన రౌడీ షీటర్ల పేర్లను తొలగించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని, అందుకు రౌడ్ షీటర్లు సత్‌ప్రవర్తనతో మసులుకోవాలని హితువు పలికారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సదాశివపేట, ఆగస్టు 5(ప్రభాతవార్త):** పట్టణానికి చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సదాశివపేట పట్టణానికి, మండలానికి చెందిన మొత్తం 33 చెక్కులు వాటి విలువ రూ.87800 రూపాయలు చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ కౌన్సిలర్ కలీం, తదితరులు పాల్గోన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం బిజెపితోనే సాధ్యం

బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్ రూరల్, ఆగస్టు 5,ప్రభాతవార్త:**

బిజెపితోనే అన్ని వర్గాలకు సంక్షేమం అందుతుందని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండల్ ఆవంచ గ్రామంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు తో కలిసి డోర్ స్టిక్కర్స్ మరియు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేష్, మండల సీనియర్ నాయకులు మహేందర్ గారు శ్రీశైలం, ఆవంచ శక్తి కేంద్రం ఇంచార్జ్ నవీన్,, మద్దూర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ శేతాయ్య బిజెపి నాయకులు శ్యామ్ గౌడ్, మహేష్, గణేష్ గారు అనిల్ చారి, విక్రమ్ చారి, లడ్డు, మచ్చుందర్ గారు అరుణ్,, దినేష్, రామ్ చరణ్,, కుమార్, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.


ఆవంచ గ్రామంలో ఇంటింటికి బిజెపిలో ఆ పార్టీ నాయకులు

### అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి ప్రతిభ చూపిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు : ప్రిన్సిపాల్

**మెదక్ టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో మూడవ స్థానంలో నిలిచి విజయ కేతనాన్ని ఎగురవేశారని ప్రిన్సిపల్ హుస్సేన్ తెలిపారు. హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి 11వ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో కళాశాలలో బిఏ తృతీయ సంవత్సరం చదువుతున్న రాథోడ్ అశోక్ 5000 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పథకాన్ని సాధించాడు. అలాగే బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నునావత్ శేఖర్ స్టిపుల్ చేజ్‌లో 3000 మీటర్ల పోటీలలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పథకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఇంచార్జ్ పీడీ వెంకటేశ్వర్లు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, కళాశాల అధ్యాపక బృందం విజేతలను అభినందించారు.

## చంద్రమోళీశ్వరుడికి భస్మహారతి

**నారాయణఖేడ్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** శ్రావణమాసం సందర్భంగా బ్రహ్మశ్రీ గురురాజుశర్మ పురోహిత బృందం శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీల బాధ్యుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన భస్మ హారతి వైభవంగా కొనసాగింది. సాక్షాత్తు ఉజ్జయినిలో నిర్వహించే కార్యక్రమం భక్తుల కోసం నారాయణఖేడ్‌లో మొదటిసారి అంకురార్పణ చేసిన బ్రహ్మశ్రీ గురురాజుశర్మ భక్తుల్లో ఆధ్యాత్మిక, భక్తి జిజ్ఞాస పెంచేందుకు చేస్తున్న కృషి అద్భుతం, అపూర్వం, అనిర్వచనం. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు శ్రీ చంద్రమోళీశ్వరుడు మహాకాలుడి రూపంలో దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లలితాంబికా దేవి ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పంతులు, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు కొక్కుల శంకర్ జ్యోత్స్న దంపతులు శ్రీ సంగమేశ్వర షాపింగ్ మాల్ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### ఓపెన్ డ్రైన్ నిర్మాణానికి కార్పొరేటర్ శ్రీకారం

**రామచంద్రాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలోని లోతట్టు ప్రాంతంలో రూ.23 లక్షలతో నిర్మించే ఓపెన్‌డ్రైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జగన్నాథ్‌రెడ్డి, జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్, ఏఈ దివ్య, చంద్రశేఖర్‌గుప్తా, తిరుమల్‌గౌడ్, శశికళ యాదవరెడ్డి, వీరారెడ్డి, వాసుదేవ్, మాధవరెడ్డి, రాజశేఖర్, యాదయ్య, సిఎం మల్లేష్, వెంకట్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, భుజంగరెడ్డి, నిరంజన్‌రెడ్డి, సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బాలికల జోలికొస్తే జైలుకే : సిఐ

**సిర్గాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మైనర్ బాలికల జోలికి వస్తే జైలు ఊసలు లెక్కబెట్టక తప్పదని సిఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మైనర్ బాలికల జోలికిపోతే ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేస్తామని, బాధితుడికి 14 సంవత్సరాలు లేదా యావజ్జీవ కారాశిక్ష పడుతుందని పేర్కొన్నారు. యువకులు మైనర్‌ల జోలికి పోయి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితువు పలికారు.

### పప్పు దినుసుల పంటలను పరిశీలించిన ఏడిఎ

**న్యాల్‌కల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రైతులు సాగు చేస్తున్న పప్పు దినుసుల పంటలను మంగళవారం వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి, మండల వ్యవసాయ అధికారి అవినాష్‌వర్మలు పరిశీలించారు. ఈ సందర్బంగా ఏడిఎ బిక్షపతి, ఏఓ అవినాష్‌వర్మలు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులకు డబ్లుఆర్‌జిఈ-97 రకం కంది విత్తనాలు 78 ఎకరాల్లో, 100 ఎకరాల్లో ఎంజిఇ-295 రకం పెసర విత్తనాలు సాగు చేసేందుకు అందించామని పేర్కొన్నారు. విత్తనాలు అందుకున్న రైతులు సాగు చేస్తున్నారన్నారు. పెసర పంట పూతదశలో ఉందని, పంట అధిక దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు రైతులకు వివరించారు. పంట చేతికి అందాక విత్తనాలు నిల్వ చేసి వచ్చే వానా కాలంలో ఇతర రైతులకు విత్తనాలుగా అందచేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ ఈనా,సునీత్, రైతులు పాల్గొన్నారు.

### 'చలో హైదరాబాద్' గౌడ సంఘం గోడపత్రిక ఆవిష్కరణ


చలో హైదరాబాద్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న గౌడ సంఘం నేతలు

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** సర్వాయి పాపన్న మహారాజ్‌గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ప్రభుత్వం అధికారింగా నిర్వహిస్తున్న కార్యక్రమం గోడ పత్రికను మంగళవారం గౌడ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జౌ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వీరగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్‌గౌడ్, జహీరాబాద్ సంఘం అధ్యక్షులు మాణిక్ ప్రభుగౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు రంగయ్యగౌడ్, కోహీర్ మండల అధ్యక్షులు అంజయ్యగౌడ్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్,ఝరాసంగం మండల అధ్యక్షులు పరశరాం గౌడ్, మాజీ చైర్మన్ మురళికృష్ణ, బిజెపి రాష్ట్ర నాయకులు యం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకురాలు రాజమణి గౌడ్,నాయకులు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వాసుగౌడ్, అశోక్‌గౌడ్, నర్సింలుగౌడ్, బక్కగౌడ్, బాలరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సత్‌ప్రవర్తనతో మెలగండి : ఎస్ఐ


రౌడీ షీటర్లుకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ వినయ్‌కుమార్

**జహీరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** పలు నేరాలతో సంబంధం ఉన్న రౌడీ షీటర్లు, మత విద్వేశాలు రెచ్చగొట్టే వారు ఎలాంటి నేరాలు,మత విద్వేషాలలతో పాల్గొనకుండా సత్‌ప్రవర్తనతో ముందుకు సాగాలని పట్టణ ఎస్ఐ ఎం వినయ్‌కుమార్ సూచించారు. మంగళవారం పట్టణంలోని కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నేరాలతో సంబంధం ఉన్న వారిని ఠాణాకు ఆహ్వానించి కౌన్సిలింగ్ ఇచ్చారు. పట్టణంలో శాంతి భద్రతలకు విగాథం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రైతుల ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం

-శాస్త్రవేత్త డాక్టర్ కె అరుణకుమారి

**చౌటకూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల ఆర్థిక స్థితిగతులపై అధ్యాయనం చేస్తున్నామని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ జె అరుణకుమారి అన్నారు. మండల కేంద్రమైన చౌటకూరులో మంగళవారం రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ నేపథ్యం గల చిత్రపటాన్ని గీసి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తాము సాగు చేసే పంటలపై మేళకులకు తెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి సందీప్‌గౌడ్, ఏఓ దత్తు, విద్యార్థులు డి సాయికిరణ్, కళ్యాణి, ఏ రితీష్, అభినవ్, కార్తీక్, అభ్యుదయ, రైతులు మాణిక్‌రెడ్డి, మధుసూదన్, జనార్ధన్, జాఫర్ మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్


పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**పటాన్‌చెరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీసుస్టేషన్‌ను ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల మెయింటెనెన్స్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, స్టేషన్ రికార్డ్‌లను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్‌ను త్వరగా పూర్తిచేయాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ఇన్వెస్టిగేషన్‌లో ఎలాంటి సందేహాలున్న ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్ హెచ్ఓ కు సూచించారు. ఆస్తి సంభందిత నేరాలుజరుగుతున్న ప్రాంతాలను హాట్‌స్పాట్‌గా గుర్తించి, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్ హెచ్ఓకు సూచనలు చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయగలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను అందించుకోవాలని సూచించారు. జిల్లాలో పటాన్ చెరు సబ్ డివిజన్ ఏరియాలో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, సైబర్‌నేరాల నివారణ గురించి ప్రజలలో విద్యా సంస్థలాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ పన్నిన వలలో చిక్కుతున్నారని, ఈజీ మనీ అనేది సైబర్ నేరగాళ్ల పన్నాగం అని గుర్తించాలని యువతకు సూచించారు. నేరాల నియంత్రణ, జరిగిన నేరాలను ఛేదించడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ ధాబాలు, పెట్రోల్ పంపులు, విద్యాసంస్థలు, షాప్సలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. అనంతరం పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాది దారులతో స్వయంగా ఎస్పీ మాట్లాడుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పటాన్‌చెరు పోలీసులు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. పోలీసు శాఖ మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి పోలీసు శాఖ పని తీరుపై ప్రజల అభిప్రాయం చాలా అవసరం అని జిల్లా ఎస్పీ అన్నారు.